TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 293 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.19.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్ లను తీసుకు రావాలని కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తిరుగుతున్న మెట్రో రైళ్లల్లో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ లేదు. రద్దీ ఎక్కువున్న సమయాల్లోనే కాకుండాసాధారణ రోజుల్లో కూడా ప్రయాణికులు నిల్చునే ప్రయాణిస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ట్రైన్ లోని కుడి, ఎడమ భాగాల్లో మాత్రమే సీట్లు ఉండటం. మధ్య వరుసలో భోగీలన్నీ ఖాళీగానే ఉంటాయి.దీంతోచాలా తక్కువ మంది ప్రయాణికులకు మాత్రమే సీట్లు దొరికే అవకాశం ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో కనీసం నిల్చోని ప్రయాణం చేయడానికి కూడా ఖాళీ ఉండటం లేదు. దీంతో తర్వాతి ట్రైన్ కోసం నిరీక్షించాల్సి వస్తోంది.ప్రస్తుతం సమ్మర్ కావడంతో మెట్రోలో రద్దీ విపరీతంగా పెరిగింది. జనంతో మెట్రో రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలో మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్‌లు తీసుకురావాలని అధికారులు ఎప్పటినుంచో భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పుడు మరో ముందడుగు పడింది. ఇటీవల మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో కొత్త కోచ్‌ల ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. ఇందుకు వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.


## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:బెంగాల్‌లో గత టీఎంసీ సర్కార్ ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనం రూ.2500 అందించిన విషయం తెలిసిందే. తాజాగా సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలిపివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయం పాలైంది. దీంతో బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు సువేందు అధికారి.

## ప్రాణహితపై ఎలా ముందుకెళ్దాం?



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను కొమరంభీం జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రతిపాదించింది. 2008 నవంబర్ 19న శంకుస్థాపన చేశారు. ప్రాణహిత నది నుంచి 160 టీఎంసీల నీటిని సాగు, తాగునీటి అవసరాల కోసం వినియోగించుకోవాలని నిర్ణయించారు. వార్ధా, పెన్‌గంగ నదులు సంగమించి ప్రాణహిత నదిగా రూపొందే స్థలం వద్ద ఈ బ్యారేజీకి రూప కల్పన చేశారు. 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే 1.8 టీఎంల నీరు నిల్వ ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సిర్పూర్, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ప్రాజెక్ట్ స్థలాన్ని 200 మీటర్లు ఎగువన జరిపి వార్ధా నదిపై నిర్మించాలనే అంశాన్ని సైతం రేవంత్‌రెడ్డి సర్కార్ పరిశీలిస్తోంది. తుది డీపీఆర్ వస్తే గాని నిర్మాణంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ముంపును తగ్గించడంతో పాటు నిర్దేశించిన స్థాయిలో గరిష్ట నీటిని వినియోగించు కునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గతంలో జరిగిన చర్చల ప్రకారం సముద్ర మట్టానికి 148 మీటర్ల ఎత్తున నిర్మించేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే ఆ రాష్ట్రం పరిధిలో ముంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందనీ, మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తులో నిర్మించాలని సర్కార్ భావిస్తోంది. తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ కు నీటిని తరలించే వీలుంటుంది.

మహారాష్ట్రను ఒప్పిస్తేనే ముందుకు

మహారాష్ట్ర ఒప్పు కుంటేనే తుమ్మిడి హట్టి ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుంది. అయితే గత ప్రభుత్వం 2016లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో కాకుండా 150 ఎత్తున నిర్మించాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పట్ల మహారాష్ట్ర సానుకూలంగా లేదని తెలుస్తోంది. పక్క రాష్ట్రం నిర్మించే ప్రాజెక్ట్ వల్ల తమ రైతులు భూముల కోల్పోవడాకి ఒప్పుకోవడం లేదు. దాంతో రాష్ట్రక్రి చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలను రంగంలోకి దింపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో పాటు ప్రధాని మోడీకి లేఖలు రాశారు. త్వరలో సీఎం నేతృత్వంలోని మంత్రుల బృందం మహారాష్ట్రకు వెళ్లి చర్చలు జరపాలని నిర్ణయించింది.

ముంపుపై భిన్నాభిప్రాయాలు

తుమ్మిడి హట్టి ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు గురయ్యే భూములపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే కేవలం 300 ఎకరాల వరకు భూములు ముంపుకు గురవుతాయనే విషయంలో ఇంజినీర్లు, నీటి పారుదల రంగ నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు లేదు. 150 మీటర్ల ఎత్తులో మాత్రమే రెండు రకాల వాదనలు వినిపిస్తున్నాయి. 1250 ఎకరాలు ముంపుకు గురవుతుందని కొందరు, 3 నుంచి 4 వేల ఎకరాల వరకు భూమి ముంపుకు గురయ్యే అవకాశం ఉ ందని మరి కొందరు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తయారు చేస్తున్న డీపీఆర్ బయట కొస్తే ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


వినియోగంలోకి పాత కాలువలు

ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్ కు సంబంధించి గత సర్కార్ రూ.11 వేల కోట్లు వ్యయం చేసి కాలువల నిర్మాణం చేసింది. 106 కిలో మీటర్ల విస్తీర్ణంలో కెనాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయగా, 71.5 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేశారు. 46 కిలో మీటర్ల కాల్వల నిర్మాణం పనులు పూర్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన బీఆరఎస్ ప్రభుత్వం ప్రాణహితను పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను చేపట్టింది. ప్రస్తుత సర్కార్ ఈ కాలువలను తిరిగి వినియోగంలోకి తేవాలని సంకల్పించిది. అందుకు తగ్గట్టుగా ప్రాజెక్ట్ కొత్త డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది.

ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌ను వెంటనే చేపట్టాలి

గత సర్కార్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌ను వెంటనే చేపట్టాలి. 150 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే కేవలం 1250 ఎకరాల భూమి మాత్రమే ముంపుకు గురువుతుంది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు 1.56 లక్ష?ల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందుతుంది. తుమ్మిడి హట్టి నుంచి సూర్గపల్లి వరకు (28.5 కిలో మీటర్లు) లిఫ్ట్ చేయాలి. 71.5 కిలో మీటర్ల వద్ద మైలారం ప్రాజెక్ట్ చేపట్టాలి. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీరు చేరుతుంది. మేడిగడ్డ ఎత్తి పోతలతో పోల్చితే తక్కువ వ్యయంతో తెలంగాణకు సాగు, తాగు నీరందుతుంది. ప్రభుత్వం ఈ ప్రాజక్ట్‌ను చిత్త శుద్ధితో పూర్తి చేయాలి.

## కేబీఆర్ పార్క్ పరిరక్షణపై సుప్రీం కీలక ఆదేశాలు




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కేబీఆర్ నేషనల్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్క్ చుట్టుపక్కల ఉన్న ఈకో-సెన్సిటివ్ జోన్‌లో చెట్లు నరకడాన్ని అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తాత్కాలిక స్టే విధించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కేబీఆర్ పార్క్ ఈకో-సెన్సిటివ్ జోన్‌లో సుమారు 1,300 చెట్లను నరికే ప్రమాదం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం రోజుకు దాదాపు 50 చెట్ల వరకు పగలు-రాత్రి తేడా లేకుండా నరుకుతున్నారని తెలిపారు. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం చెట్ల నరికివేత తప్పదని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు.

## అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులివ్వాలి



వికారాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని కోరారు. ఆదివారం టీడబ్ల్యూజేఎఫ్ విరారాబాద్ జిల్లా మహాసభ సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏండ్ల తరబడి సమస్యలు పెండింగ్‌లో ఉ ండటంతో జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రెండున్నర ఏండ్ల తర్వాత ఎట్టకేలకు అక్రిడిటేషన్‌లు, ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో మహిళా జర్నలిస్టుల సంఖ్య పెరుగుతోందనీ, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పని చేసే చోట నుంచి ఇంటివరకు రాత్రి పూట రవాణా వసతిని ఏర్పాటు చేయాలనీ కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెడుతున్న నూతన హెల్త్ కార్డుల పథకాన్నీ జర్నలిస్తులకూ వర్తింప చేయాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల డిమాండ్లపై తీర్మానాలు చేశారు. ఈ మహాసభలో సీనియర్ జర్నలిస్టులు ఎం.రవీందర్, సంజీవ, రాంచందర్, వెంకట్ రాంరెడ్డి, పెద్దసంఖ్యలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

34 మందితో జిల్లా కమిటీ

టీడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీని 34మందితో ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష?నిలుగా టి.రాంచందర్, కార్యదర్శిగా ఎండీ షఫీ, ఉపాధ్యక్షులుగా ఎ.ఆనంద్, మురళి గుప్తా, కె.కృష్ణగౌడ్, సి.శ్రీనివాస్, కె.పాండు, హఫీజ్, బీమాషాప్ప,సహాయ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

## అంగన్వాడీ, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అంగన్వాడి,ఆశా వర్కర్స్‌కి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీలకు వేతనాలు రూ 18000/- లకు పెంచాలనీ, ఆశాలకు పారితోషకాలు రూ.18000/- ఫిక్స్ చేయాలని, ప్రీ -- ప్రైమరీ,పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని,ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని వేతనాలను ప్రతి నెల ఒకటో తేదీన చెల్లించాలని, ఉ ద్యోగ భద్రత కల్పించాలని, సెస్ ( జనాభా లెక్కలు) బి ఎల్ ఓ డ్యూటీలు, సర్ లాంటి పనుల నుండీ అంగన్వాడీ, ఆశా వర్కర్లకు మినహాయింపు ఇవ్వాలని,ఇతర సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు వినతి పత్రాన్ని అందజేయాలని అంగన్వాడి ,ఆశ యూనియన్ రాష్ట్ర కమిటీలు నిర్ణయం చేశాయి. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు ఉ ప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి నివాసంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలతో కల్సి వినతిపత్రం అందజేయడం జరిగింది.

అదే విధానం ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలను మానుకొని ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ విద్యను అంగన్వాడీలకే ఇవ్వాలని డిమాండు చేశారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం పరిచేందుకు, ప్రతి ఒక్కరూ భాగస్వాములై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పెన్ గంగా భవన్ లో ప్రత్యేక రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవతా దృక్పథంతో సేవలందించే రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది చొరవ చూపి రెడ్ క్రాస్ సభ్యత్వాలను నమోదు చేసుకోవాలని, నెలరోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సూచించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సభ్యత్వం స్వీకరించి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గంగేశ్వర్, స్టేట్ ఎంసీ మెంబర్ విజయ్ బాబు, సభ్యులు సామల ప్రశాంత్, సామ రూపేష్ రెడ్డి, కిషన్ రావు, వెంకటస్వామి, వెంకట్ రెడ్డి, సంతోష్, పలువురు రెడ్ క్రాస్ ప్రతినిధులు, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజర్షిషా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో గిరిజన ప్రాంతాల అభ్యున్నతి కోసం వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల చేపట్టనున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం నీతి ఆయోగ్ సీఈఓ అధ్యక్షతన, సంబంధిత అదనపు కార్యదర్శులతో కలిసి నిర్వహించిన 49వ ఈసీ సమావేశంలో ఆయన కలెక్టరేట్ లోని ఎన్ఐసి విసి హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆదిలాబాద్ జిల్లా పరిపాలన విభాగం సమర్పించిన రూ.5.79 కోట్ల విలువైన ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమగ్ర నివేదికను వివరిస్తూ, జిల్లాలో గిరిజన ప్రాంతాల అభ్యున్నతి కోసం వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టనున్నామని తెలిపారు. అందులో భాగంగా నార్నూర్ బ్లాక్‌లో శాస్త్రీయ పద్ధతులు, మార్కెట్ లింకేజీల ద్వారా ల్యాక్ (లక్క) సాగును ప్రోత్సహించడానికి rs40 లక్షల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 12 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైందని, ప్రస్తుతం మరో 8 గ్రామాలకు విస్తరించి మొత్తం 20 గ్రామాల్లో దీనిని అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ ల్యాక్ సాగు ద్వారా సుమారు 370 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరడమే కాకుండా, ఏడాదికి rs15 లక్షల పెట్టుబడితో దాదాపు rs21 లక్షల ఆదాయం లభిస్తుందని వివరించారు. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా దీనికి మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నామని, రైతులకు అవసరమైన సాంకేతిక శిక్షణను ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, సాంకేతిక శిక్షణ సంస్థల సహకారంతో అందిస్తున్నట్లు తెలిపారు.. అదేవిధంగా జిల్లాలో వాతావరణ మార్పులను తట్టుకునేలా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ?3.8 కోట్ల వ్యయంతో 'వాడీ సాగు, సమగ్ర వ్యవసాయ ప్రాజెక్టు' క్రింద బోర్ వెల్స్ రీఛార్జ్ నిర్మాణాలు, ఫార్మ్ పాండ్స్, తోటల పెంపకం వంటి పనుల చేపట్టనున్నామని తెలిపారు. ఇప్పటికే 90 ఎకరాల్లో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా విజయవంతంగా అమలు చేశామని, తద్వారా 286 మంది గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ మూడు అంచెల సాగు విధానం ద్వారా రైతులకు స్వల్పకాలికంగా కూరగాయల సాగుతో ఏడాదికి rs40,000 నుండి rs60,000 వరకు, ఉద్యానవన పంటల ద్వారా దీర్ఘకాలికంగా rs60,000 నుండి rs2 లక్షల వరకు వార్షిక ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు కృషి విజ్ఞాన కేంద్రం (KVK), ఉద్యానవన పరిశోధనా సంస్థలు, ఐటీడీఏ నర్సరీల ద్వారా అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తున్నట్లు ఆయన ఉన్నతాధికారులకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీఓ రవీందర్, నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి రాహుల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్



యువకులకు సర్టిఫికెట్ అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి




జెండా ఊపి ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష అన్నారు. సోమవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి చేపట్టిన 5కే మారథాన్ రన్ లో వారు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, నేతాజీ చౌక్, అంబెడ్కర్ చౌక్ మీదుగా తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు సాగింది. ఈ రన్ లో ఉద్యోగులు, యువత, వివిధ వర్గాల వారు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, ఉత్సాహంగా పాల్గొన్నారు. 5K రన్ లో గెలిచినా విజేతలకు ఈ సందర్భంగా మెడల్స్, ప్రశంస పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిత్యజీవితంలో యోగాన్ని భాగస్వామ్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిత్యం ధ్యానం యోగ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డివైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, డిఆర్డిఓ రాథోడ్ రవీందర్, డిపిఓ రమేష్, సంక్షేమ అధికారి మిల్కా, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, క్రీడ కోచ్లు, అధికారులు, యువత, ఉద్యోగులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక': టూరిజం కోర్సుల పోస్టర్లు ఆవిష్కరణ, విద్యార్థులకు పోటీలు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం కలెక్టరేట్లోని విసి హాల్ లో యువ టూరిజం క్లబ్స్, హెరిటేజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సుల పోస్టర్లను అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మైనారిటీ సంక్షేమ అధికారి కలీం, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, భూభారతి కోఆర్డినేటర్ స్వాగత్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బిసి స్టడీ సర్కిల్ లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా పర్యాటక రంగానికి ఎంతో అనువైన ప్రాంతమని, స్థానిక పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను విద్యార్థులందరూ తప్పక తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన జలపాతాలు, ప్రాచీన దేవాలయాలు ఉన్నాయని కొనియాడారు. ఈ రోజు జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ లైబ్రరీ, స్టడీ హాల్ విద్యార్థులకు 'జిల్లా టూరిజం' అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగిందని, దాదాపు 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నరని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీ విభాగంలో పోశెట్టి ప్రథమ, హీరామణి ద్వితీయ, వరుణ్ తృతీయ బహుమతులు, అలాగే ఉపన్యాస పోటీలలో హీరామణి ప్రథమ, ప్రియాంక ద్వితీయ, ప్రనూష తృతీయ బహుమతులగా భారత రాజ్యాంగం, జనరల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డీఎస్సీ కి సంబంధించిన విలువైన పుస్తకాలను అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సోనియా, జిల్లా టూరిజం శాఖ అధికారి రవికుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ కుసుంతాయి ఆలంకు ఘన స్వాగతం పలికిన బోరంచ శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదివాసి లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయానికి విచ్చేసిన ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ శ్రీమతి కుసుంతాయి ఆలంను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచ శ్రీకాంత్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి, రాజకీయ చైతన్యం, నాయకత్వ వికాసం కోసం నిర్వహిస్తున్న లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆదివాసి సమాజానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి రైతుల ఘన సన్మానం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సోమవారం రైతులు ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలతో కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ఈ సత్కారం చేసినట్లు రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో కొత్తగా కొనుగోలు కేంద్రాలతో పాటు, పంట నిల్వల కోసం తాత్కాలిక గోడౌన్ల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కొంతమంది కావాలనే కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు ఎలాంటి వదంతులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధరకే ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి ,మార్కెట్ కమిటీ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీలు సోయం తులసీదాస్, అగ్గు రమేష్, మావల సర్పంచ్ శేఖర్, శ్యామ్ జాదవ్, శ్రీకర్ గౌడ్, కినక బాపురావు,శ్రీనివాస్ గౌడ్, కుమ్ర లాల్ సావ్, కినక నరేష్, రైతులు పాల్గొన్నారు.

# తోటి రిపోర్టర్ జ్ఞాపకార్థం ఐజేయూ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ మే 18: తోటి రిపోర్టర్ మిత్రుడు మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం సోమవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రింట్ మీడియా సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ మంచివాడు మనలో ఒకడు సాటి జర్నలిస్టును కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని వేడుకుంటున్నామని అన్నారు. మన మధ్యలో ఉన్నవాడు మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ ,అప్రోచ్, సంయుక్త కార్యదర్శి పింజరీ శివకుమార్,కార్యవర్గ సభ్యులు కుర్ర రాజేందర్ , మహేందర్ హైమద్ పట్టణ కౌన్సిలర్లు నరేష్, కాజా అజీమ్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 5కే మారథాన్‌లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 5కే మారథాన్ కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి ఆయన పాల్గొని యువతలో ఆరోగ్య చైతన్యం, క్రీడాస్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతను మంచి మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువత, క్రీడాకారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి కృషి

## పెగడపల్లి మండల రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు : రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




పెగడపల్లి అమృత్ తెలంగాణ మే 18:గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు సాధించి ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యాలు మెరుగు పరుస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం పెగడపల్లి మండలంలో పర్యటించిన మంత్రి అడ్లూరి పెగడపల్లి నుండి ఏడు మోటల పల్లె తండ వరకు రెండు కిలోమీటర్ల మేర రూ. 2కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని తండాల మీదుగా ప్రధాన రోడ్లకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లు నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని తండాల మీదుగా రోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పెగడపల్లి నుండి ఏడు మోటలపల్లి తండా రోడ్డు నిర్మాణానికి స్థానిక రైతులు సహకరించాలని మంత్రి కోరారు. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పగడపల్లి మండలంలోని రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో మంత్రి అడ్లూరు కూరగాయలు కొనుగోలు చేశారు. ధర్మారం, పెగడపల్లి మండలాల్లో సోమవారం పర్యటించిన మంత్రి కీచులాటపల్లిలో కూరగాయలు కొనుగోలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్యాబినెట్ హోదాలో ఉన్న మంత్రి తన వద్ద కూరగాయలు కొనుగోలు చేయడంతో సదరు మహిళా వ్యాపారి సంతోషం వ్యక్తం చేసింది.

# ధాన్యం కొనుగోలులో బాధ్యత మరిచిన కేంద్ర ప్రభుత్వం

## మిల్లర్ల వద్ద నుండి మూడు పంటల బియ్యం ఎఫ్ సీఐ ఎందుకు తీసుకోలేదో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి..

## ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు : రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




ధర్మారం అమృత్ తెలంగాణ మే 18:ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం బాధ్యత మరిచిందని తప్పు కేంద్రం వద్ద పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో ధాన్యం కేంద్రాన్ని మంత్రి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు జరుగుతున్న తీరును, రైతులకు డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతున్న పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు విషయాన్ని పట్టించుకోవడంలేదని మంత్రి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో గడచిన మూడు పంటల ధాన్యాన్ని రైతుల వద్ద సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల వద్ద నిల్వ చేసిందని మంత్రి వివరించారు. ఎఫ్ సి ఐ ద్వారా బియ్యం సేకరణ చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధ్యత మరిచి బియ్యం సేకరించక పోవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రైస్ మిల్లులో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు పేరుకు పోయాయని మంత్రి తెలిపారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని పరిస్థితిని వివరించి ఎఫ్ సి ఐ ద్వారా బియ్యం సేకరణ చేయించాల్సిన విషయం మరిచి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. దేశ ప్రధాని ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక మాట మాట్లాడలేదని మంత్రి ఆరోపించారు. బాధ్యతగా రైతుల వద్ద నుండి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరిస్తుండగా బాధ్యత లేని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతులెవరు ఆందోళన పడవద్దని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. కొనుగోలు పూర్తయిన తర్వాత మిల్లర్ల నుండి వచ్చే సమస్యలకు రైతులను బాధ్యులను చేయకుండా అధికారులు బాధ్యత తీసుకొని ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం దించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. మిల్లర్లు ధాన్యం ఏ బి గ్రేడ్ విషయంలో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని ఇబ్బందులు పెడితే రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది! అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు

## జగిత్యాల నియోజకవర్గంలో లక్ష క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేశాం : ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్




జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ మే 18: మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,కొనుగోలు ప్రక్రియ,కేంద్రం లో వసతి సదుపాయాలు పై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ పూర్ మొక్కజొన్న కొనుగోలు పై రైతులు సంతోషం వ్యక్తం చేశారు,కోరిన వెంటనే కొనుగోలు కేంద్రం మంజూరు చేసి,రైతులకు ఇబ్బంది లేకుండా అవసరమైనపుడు గన్ని సంచులు మంజూరుకు కృషి చేస్తున్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు గ్రామ రైతులు.ఈ కార్యక్రమంలో కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు ఏ ఎం సి ఛైర్మన్ గడ్డం నారాయణరెడ్డి ఉప సర్పంచ్ సత్తిరెడ్డి మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి చెరుకు జాన్ గర్వందుల గంగన్న మాజీ ఆత్మ ఛైర్మెన్ ఏలేటి రాజిరెడ్డి మాజీ ఏ ఎం సి డైరెక్టర్ పురిపాటి రాజి రెడ్డి,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాపు రెడ్డి,ఏనుగు గంగారెడ్డి గడ్డం గోపాల్ రెడ్డి రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై మాక్ డ్రిల్‌తో అప్రమత్తత..ప్రాణ, ఆస్తి నష్టాల నివారణే లక్ష్యం

## నిర్మల్‌లో ఘనంగా విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్ : పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రకృతి విపత్తుల సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ పట్టణంలోని వైయస్సార్ కాలనీలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని అన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అధికారులు, సిబ్బంది అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో కూడా విపత్తుల పట్ల అవగాహన, అప్రమత్తత పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా వరదలు ముంచెత్తినట్లుగా కృత్రిమ పరిస్థితులు సృష్టించి రక్షణ చర్యలను ప్రదర్శించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, అనంతరం ఆసుపత్రులకు తరలించడం వంటి చర్యలను అధికారులు ప్రత్యక్షంగా నిర్వహించారు. అలాగే పునరావాస కేంద్రాల్లో భోజన, వసతి సదుపాయాల కల్పన ప్రక్రియను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్‌కు భారీ స్పందన

## ప్రతి ఒక్కరూ శారీరకంగా ఫిట్‌గా ఉండాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

## ఉత్సాహంగా సాగిన మారథాన్.. ఆకట్టుకున్న యోగా ప్రదర్శనలు




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం కోసం యోగా, వ్యాయామాలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. “ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక” యువజన, క్రీడా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నిర్వహించిన “ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ, మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ” కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ప్రారంభమైన మారథాన్ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. యువత, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యోగా, శారీరక వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. నిరంతర శారీరక శ్రమ వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. యోగా, ఎక్సర్‌సైజ్‌ల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మునిసిపల్ కమిషనర్ రవి బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 18, 2026: ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన తెలంగాణ మారథాన్–ఫిజికల్ లీటరసి కార్యక్రమంలో డి సి పి భాస్కర్,హాజీపూర్ గుడిపేట 13వ పటాలము కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉ పసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఎ. సి. పి. ప్రకాష్, యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం యువ భారతదేశం అని, దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్ధాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. “నో టు డ్రగ్స్ – ఎస్ టు ఎక్సర్సైజ్” నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మత, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చు అని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





బీర్పూర్ అమృత్ తెలంగాణ మే 18: మండలం కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మరియు బీర్పూర్ మండల తుంగూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని అవసరమైన గన్ని సంచులను తెప్పించాలని,అకాల వర్షాలు పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,కొనుగోలులో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో రైతులకు ఇబ్బంది అయిందని, కొనుగోలులో కొంత ఆలస్యం అయిందని అన్నారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు సర్పంచ్ లు రాజగోపాల్ హరీష్ పాక్స్ చైర్మన్ నవీన్ రావు బీర్పూర్ టెంపుల్ చైర్మన్ చేర్నేని శ్రీనివాస్ ,అధికారులు సర్పంచులు ఉప సర్పంచులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ షాప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ నూతనంగా ఏర్పాటు చేసిన 'సోలార్ పవర్ షాప్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయంగా సౌర శక్తి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు తమ ఇండ్లపై, వ్యాపార సముదాయాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని, అలాగే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఇలాంటి అధునాతన సోలార్ పరికరాల దుకాణం అందుబాటులోకి రావడం అభినందనీయమని, ప్రజలకు సౌర శక్తిపై మరింత అవగాహన కల్పించేలా నిర్వాహకులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యజమానులు జలీల్, వ్యాపారస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి: మంత్రి జూపల్లి కృష్ణారావు

## TMREIS సమావేశంలో మైనారిటీ విద్యా సంస్థల సమస్యలపై సమీక్ష
## గురుకులాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మైనారిటీల సంక్షేమం, వారి సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (TMREIS) వైస్ ఛైర్మన్ మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, వసతి, పారిశుద్ధ్యం తదితర అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే స్థానికంగా మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో పలువురు ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు చేసి తరలించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 18, 2026: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గత ఖరీఫ్ లక్ష్యాలు పూర్తి చేసిన రైస్ మిల్లర్లు ఈసారి కేటాయించిన ధాన్యం లక్ష్యాల సాధన ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకొరకు అవసరమైన హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా సినిమాకీ లాంగ్ గ్యాప్.. రీజన్ చెప్పిన మృణాల్



మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. ఏదైనా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలంటారు పెద్దలు. అలా కాకుండా అంతా అయిపోయాక ఎంత చక్కబెట్టాలన్నా మొత్తం శూన్యంలానే కనిపిస్తుంది. ఇప్పుడు హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ది కూడా అదే సిట్యుయేషన్. మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. అయితే మృణాల్ తన సినీ జీవితాన్ని ముందుగా మొదలుపెట్టింది మరాఠీ సినిమాలతో. ఆ తర్వాత బాలీవుడ్ కు వెళ్లి అక్కడ పలు హిందీ సినిమాల్లో నటించింది. కానీ తన శ్రమకు తగ్గ ఫలితాన్ని మాత్రం మృణాల్ బాలీవుడ్ లో అందుకోలేక పోయింది. సరిగ్గా అదే టైమ్ లో మృణాల్ కు తెలుగులో సీతారామం సినిమాలో నటించే అవకాశం దక్కింది. సీతారామంలో దుల్కర్ సల్మాన్ సరసన సీత పాత్రలో నటించిన మృణాల్ ఒక్క సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. తన నటనతో అందరినీ మెప్పించి వావ్ అనిపించింది. దానికి తగ్గట్టే ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సీతారామం తర్వాత మృణాల్ కు తెలుగులో వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. దీంతో ఇక మృణాల్ మళ్లీ వేరే ఇండస్ట్రీ వైపు చూసింది లేదు. రెండో సినిమాగా నాని తో చేసిన హాయ్ నాన్న సినిమా కూడా సూపర్ హిట్ అయింది. అదే టైమ్ లో మృణాల్ కు కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ కు జంటగా ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఓ సినిమా ఛాన్స్ వచ్చింది. కారణాలేంటో తెలీదు కానీ మృణాల్ మాత్రం ఆ అవకాశాన్ని వద్దనుకుంది. . మిడ్ నైట్ 2.30కి షాక్ ఇచ్చిన పాకిస్థానీ! కోలీవుడ్ ఛాన్స్ వద్దనుకుని అదే టైమ్ లో మృణాల్ టాలీవుడ్ లో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు మృణాల్ కు కోలీవుడ్ నుంచి మరో ఆఫర్ వచ్చింది లేదు. గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టకపోయినా అమ్మడికి సినిమా అవకాశాలు తగ్గాయనేది మాత్రం వాస్తవం. అయితే రీసెంట్ గా మృణాల్ ను ఎందుకు ఎక్కువ సినిమాలు చేయడం లేదని అడగ్గా, తను చేస్తున్న పాత్రలను ఆడియన్స్ ఆదరిస్తున్నారని అందుకే పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నట్టు మృణాల్ తెలిపింది.

# మాళవిక ప్లేస్ కొట్టేసిన శృతి హాసన్..?



ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. మలయాళ భామ మాళవిక మోహనన్ త్వరలో రాజా సాబ్ తో తెలుగు ఎంట్రీ ఇస్తుంది. ఐతే డైరెక్ట్ తెలుగు సినిమా చేయలేదు కానీ మాస్టర్ తో అమ్మడు తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చింది. తమిళ్ లో ఇప్పటికే ఆడియన్స్ ని అలరిస్తున్న మాళవిక తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకోవాలని చూస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. ఇదిలాఉంటే లోకేష్ కనకరాజ్ తో మాస్టర్ సినిమా చేసిన మాళవిక ఆ టైం లోనే కూలీ సినిమా గురించి డిస్కషన్ వచ్చిందట. రజనీ కూతురిగా ముందు తననే అనుకున్నారని కాకపోతే ఆ ఛాన్స్ మిస్ అయ్యిందని అంటుంది మాళవిక. ప్రస్తుతం లోకేష్ కనకరాజ్ సూపర్ స్టార్ రజినీతో కూలీ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో శృతి హాసన్ ఫిమేల్ లీడ్ గా నటుస్తుంది. రజిని కూతురిగా ఈ సినిమాలో శృతి హాసన్ కనిపిస్తుందని తెలుస్తుంది. ఐతే లోకేష్ ఈ పాత్ర కోసం ముందు మాళవికని అనుకున్నారని తెలుస్తుంది. ఐతే మరి ఆమెను ఎందుకు వద్దనుకున్నారో ఏమో కానీ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వచ్చి చేరింది. ఐతే శృతి హాసన్ ఈమధ్యనే లోకేష్ కనకరాజ్ తో ఒక వీడియో సాంగ్ చేసింది. ఆ కాంబినేషన్ సెట్ అవ్వడం వల్ల ఈ ఛాన్స్ వచ్చి ఉండొచ్చని అంటున్నారు. ఈమధ్య శృతి హాసన్ తన దాకా వచ్చిన ఛాన్స్ లను వదిలేస్తుంది. అడివి శేష్ తో డెకాయిట్ సినిమా ముందు శృతి హాసన్ నే హీరోయిన్ గా ఫిక్స్ చేయగా మధ్యలో ఏమైందో ఏమో కానీ ఆమె ప్లేస్ లో మృణల్ ఠాకూర్ ని తీసుకున్నారు. లాస్ట్ ఇయర్ ప్రభాస్ తో సలార్ 1 సినిమా చేసిన అమ్మడు నెక్స్ట్ తెలుగు సినిమా ఏది ఓకే చేయలేదు. తమిళ్ లో కూడా శృతి హాసన్ కేవలం కూలీ ఒక్కటే చేస్తుంది. అక్కడ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వస్తే.. ఇక్కడ శృతి ప్లేస్ లో మృణాల్ వచ్చింది. మరి శృతి కెరీర్ మీద అంత ఫోకస్ గా లేదన్న టాక్ ఎప్పటినుంచో వినిపిస్తుంది. అంతకుముందు ఏమో కానీ ఇప్పుడు కొత్త హీరోయిన్స్ చాలామంది ఆప్షన్స్ ఉన్నారు కాబట్టి ఆమెను లైట్ తీసుకునే ఛాన్స్ ఉంటుంది.

# సలీం కోసం అనార్ వెయిటింగ్



తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. షామా శికందర్ పరిచయం అవసరం లేదు. వరస ఫోటోషూట్‌లతో అగ్గి రాజేస్తున్న ఈ బ్యూటీ బోల్డ్ / డస్కీ లుక్స్ తో హృదయాల్ని టచ్ చేస్తుంది. తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. చీరలో షామా ముగ్ధ మనోహర రూపానికి యూత్ ఫిదా అయిపోతోంది. షామా ఈ కొత్త లుక్ లో సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. దేవదాస్ కోసం ఎదురు చూస్తున్న పార్వతిలా.. సలీం కోసం వెయిటింగ్ లో ఉన్న అనార్ లాగా కనిపిస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సింపుల్ శారీకి డిజైనర్ బ్లౌజ్ కాంబినేషన్ పర్ఫెక్ట్ ఫిట్ గా కనిపిస్తోంది. చేతిలో కలువ రేకు బూరె బుగ్గను తాకుతుంటే యథాలాపంగా ఏదో ఆలోచిస్తూ కనిపించింది. షామా ట్రెడిషనల్ లుక్ కి బంగారు వర్ణం డిజైనర్ పరికిణీ, చెవులకు ఆ పొడవాటి జూకా అదనపు ఆకర్షణగా మారింది. ఈ లుక్ చూడగానే విరహంతో వీగిపోతున్న రాణిలా కనిపిస్తోందంటూ కొందరు అభిమానులు పొగిడేస్తున్నారు. యే మేరీ లైఫ్ హై ఫేమ్.. నటి షామా.. జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్ లో ఉన్న సంగతి తెలిసిందే. డేటింగ్ వ్యవహారం ఎలా ఉన్నా కానీ, షామా ఇప్పటికీ బాలీవుడ్ లో అవకాశాల కోసం వేటను ఆపలేదు. సౌత్ సినీపరిశ్రమలపైనా దృష్టి సారించిందని కథనాలొచ్చాయి.




# దిశా పటానీ బిగ్ బ్లో..



షాకవ్వాలంతే ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. ట్రెడిషనల్ లెహంగా.. ఇంకేవైనా.. దుస్తులు ఏవి? అనేది ముఖ్యం కాదు. వాటిని ప్రదర్శిస్తున్నది ఎవరు? అనేదే ముఖ్యం. కొందరు డ్రెస్ తొడిగితే ఆ డ్రెస్ కే అందం వస్తుంది. ఇదే కేటగిరీకి చెందుతుంది దిశా పటానీ. ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. అంటూ ఎల్లే ఇండియా – ది ఎల్లే లిస్ట్ 2024 పేరుతో రిలీజ్ చేసిన ఈ స్పెషల్ ఫోటోషూట్ కుర్రకారు వాట్సాప్ లలో వైరల్ గా మారుతోందంటే దానిలో ఎంత ఎలివేషన్ కనిపిస్తోందో అర్థం చేసుకోవాలి. పటానీ ఎంపిక చేసుకున్న డిజైనర్ డ్రెస్ లో ఎంతో హాలి గా కనిపిస్తోంది. ముఖ్యంగా తన అందాలను ఎలివేట్ చేయడంలో ఈ డ్రెస్ అద్భుతంగా సెట్టయిందని చెప్పాలి కెరీర్ మ్యాటర్ కి వస్తే .. ఇటీవల కల్కి 2898 ఏడి చిత్రంలో కనిపించింది దిశా పటానీ. తదుపరి సీక్వెల్ లోను కనిపించనుంది. మరోవైపు వెల్ కం టు ది జంగిల్ లాంటి భారీ మల్టీస్టారర్ చిత్రంలోను దిశా నటిస్తోంది. ఇవేగాక, తన తదుపరి చిత్రాల గురించి అప్ డేట్ చెప్పాల్సి ఉంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com